క్లుప్తంగా

లక్ష్యాలను అధిగమించాలి

మందస: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని డీఎల్‌పీవో ఇప్పిలి వెంకటరమణ అన్నారు. మందసలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీపీడీపీ 2024–25 ప్లాన్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇంటి పన్నుల వసూళ్లను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని, విశ్వకర్మ, స్వమిత్వ అంశాలపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు సంబంధించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కులవృత్తులు చేసుకునే వారిని గుర్తించి, వారికి ప్రభుత్వం అందించనున్న సాయం అందేలా చూడాలన్నారు. ఎంపీడీవో అరసాడ రఘుపతిరావు, జిల్లా రిసోర్స్ పర్సన్ పేరాడ ఆనందరావు, మండల కోఆర్డినేటర్ కె.మోహనరావు ఉన్నారు.

చిరస్మరణీయుడు రాజగోపాలరావు



రాజగోపాలరావు విగ్రహం వద్ద తిలక్ తదితరులు

కోటబొమ్మాళి: శ్రీకాకుళం జిల్లా ప్రజానీకం మదిలో చిరస్మరణీయుడుగా స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. మంగళవారం బొడ్డేపల్లి 101వ జయంతిని పురస్కరించుకొని కోటబొమ్మాళి మండలపరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, పార్టీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, నాయకులు సుగ్గు రామిరెడ్డి, కవిటి రామరాజు, జి.నాగభూషణరావు, మెట్ట శాంతారావు, పడా వెంకటరావు, మూల మోహన పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పార్లమెంట్ మాజీ సభ్యుడు, దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు జయంతిని పట్టణంలో నిర్వహించారు. కాశీబుగ్గ బస్టాండ్ కేటీరోడ్డులో ఉన్న బొడ్డేపల్లి విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, సనపల సింహాచలం, వజ్జ బాబూరావు, మాజీ కౌన్సిలర్ కోత పూర్ణచంద్రరావు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, పాలవలస వైకుంఠరావు పాల్గొన్నారు.

ఆదిత్యలో 'ఇంజినీరింగ్ ఫిజిక్స్' పుస్తకావిష్కరణ

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 'ఇంజినీరింగ్ ఫిజిక్స్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. బీఎస్అండ్‌హెచ్ విభాగానికి చెందిన అసో; ఛయేట్ ప్రొఫెసర్లు ఎం.సంతోష్‌కుమార్, కె.రవికుమార్, టి.గుణవర్ధన్‌నాయుడు, ఎన్.నాగేశ్వరరావు రాసిన రచించిన పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. జెఎన్‌టీయూ పరిధిలోని ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.ఆజాద్, ఆర్.శాంతికుమార్ ఉన్నారు.

అర్బన్ మార్కెట్ ప్రారంభం



అర్బన్ మార్కెట్ ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మంగళవారం ప్రారంభించారు. మెప్మా పీడీ కిరణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ బి గిరిబాబు, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, కమిషనర్ నాగేంద్రకుమార్, సిటి మిషన్ మేనేజర్ పిన్నింటి మోహనరావు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యమే ధ్యేయం



ఆర్‌బీకే ఆవరణలో పిరియా విజయ తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: సంక్షేమ రాజ్యమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కొళిగాం పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ సంతోష్ మండలా, ఎంపీపీ బోర పుష్ప, జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల సమన్వయకర్త పాతిర్ల రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

నృత్యాలతో అలరించిన విద్యార్థులు

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు, నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డ్యాన్స్‌లు, నృత్యాలతో సందడి చేశారు. ప్రధానోపాధ్యాయులు తారకేశ్వర్ పండా, బి.అప్పలస్వామి పాల్గొన్నారు.

ప్రజలకు అండ.. వైఎస్సార్‌సీపీ జెండా

- ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- ఉత్సాహంగా పాల్గొన్న శ్రేణులు

ప్రజలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా అండగా నిలుస్తోందని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అందరూ సన్నద్ధం కావాలన్నారు. పార్టీ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.



టెక్కలి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్, చింతాడ మంజు



ఇచ్ఛాపురం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు



కవిటి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు



కోటబొమ్మాళి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కంచిలి: కేక్‌ను కట్‌చేస్తున్న పార్టీ నాయకులు



సంతబొమ్మాళి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి తదితరులు



కాశీబుగ్గ: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



సోంపేట: వేడుకల్లో ఎంపీపీ నిమ్మన దాస్, నాయకులు



నందిగాంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న పేరాడ తిలక్

యువత ఉన్నత స్థాయికి ఎదగాలి

- జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక



క్రికెట్ విజేత గరుడభద్ర జట్టుకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక, ఏఎస్పీ ప్రేమ్ కాజల్

వజ్రపుకొత్తూరు: కఠోర శ్రమ, కచ్చితమైన లక్ష్యంతో ఉన్నస్థాయి నుంచి ఉన్నత స్థాయికి యువత ఎదగాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆకాంక్షించారు. పూండిలోని సాయి వినీత్ విద్యా సంస్థల ఆవరణలో ఎస్సై సీహెచ్ రామారావు అధ్యక్షతన కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఇందులో భాగంగా నిర్వహించిన క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌లో వజ్రపుకొత్తూరు, మందస, పలాస మండలాల నుంచి 68 జట్లు పాల్గొనగా.. ఆరు జట్లు విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచాయి. గెలుపొందిన వారికి ట్రోఫీలతో పాటు ప్రశంసా పత్రం, క్రికెట్, వాలీబాల్ కిట్లను, క్యారమ్స్‌లో విజయం సాధించిన హరిపురం, పూండి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పోలీసులంటే బెరకు పోవాలని.. ప్రజల రక్షణకే పోలీసులు ఉన్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ఏఎస్పీ ప్రేమ్‌కాజల్ మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడవద్దని హితవు పలికారు. డీఎస్పీ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. యువత క్రీడలపై దృష్టిసారించి మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా సేవలందిస్తున్న పూండిలోని సందీప్ మెమోరియల్ గ్రంథాలయంతో పాటు మందస, కాశీబుగ్గ గ్రంథాలయాలకు వాటర్ కూలర్, పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్, పలాస ఎస్టీ బాలికల వసతి గృహానికి వాటర్ కూలర్ అందజేశారు. కార్యక్రమంలో కాశీబుగ్గ, రూరల్ సీఐలు విజయానంద్, ఈశ్వరరావు, సాయి వినీత్ విద్యా సంస్థల అధినేతలు డాక్టర్ సీహెచ్ కోదండరావు, డాక్టర్ కె.లీల, కాశీబుగ్గ, మందస ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



ఫ్లాగ్‌మార్చ్‌లో కేంద్ర బలగాలు

ఇచ్ఛాపురం: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యమని సీఐ టి.ఇమ్మాన్యుయేల్‌రాజు అన్నారు. ప్రజల్లో శాంతియుత వాతావరణంపై అవగాహన కల్పించేందుకు పట్టణంలోని ప్రధాన వీధులు, సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రూరల్ ఎస్ఐ ఎన్ లక్ష్మణ్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణులకు వరం గ్రామ సచివాలయం



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

కవిటి: గ్రామీణులకు సచివాలయాలు వరంగా మారాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. డిగొనపపుట్టుగలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జె.యుగంధర్, పీఎంతిలక్, దేవరాజ్‌సాహు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే మహిళా సాధికారత

- చేయూత సంబరాల్లో దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్



నమూనా చెక్కును ఆవిష్కరిస్తున్న దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్

కోటబొమ్మాళి:

మహిళా సాధికారతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ చేయూత సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కోటబొమ్మాళి మండలానికి చేయూత పథకం ద్వారా నాలుగు విడతల్లో 49 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులకు మద్దతు పలకాలని కోరారు. అనంతరం చేయూత నాలుగో విడతలో భాగంగా 6,497 మందికి మంజూరైన 12 కోట్ల 18 లక్షల 18 వేల 750 రూపయల విలువైన నమూనా చెక్కును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై.పద్మజ, వెలుగు ఏసీ ఎస్.శ్రీరాములు, ఏపీఎం కె.రాము, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, సర్పంచ్‌లు కె.సంజీవరావు, గురువెల్లి కేశవరావు, బి.ఎల్లయ్య, నేతింటి అప్పలస్వామి, సుంకరి జనార్దన, కోత చిన్నారావు, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు అప్పన్న, వాన అసిరినాయుడు, బగాది దివాకర్, పూజారి సత్యం, నాయకులు కవిటి రామరాజు, దుక్క రామక్రిష్ణ, బమ్మిడి శ్రీనివాస్, తర్ర కామినాయుడు, వాన ఆదినారాయణ, రాంపాత్రుని శివారెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం: మంత్రి అప్పలరాజు



నమూనా చెక్‌ను పంపిణీ చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమం చేరువైందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ సంత మైదానం వైఎస్సార్ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన చేయూత సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22 వేల మంది లబ్ధిదారులకు రూ.40 కోట్ల విలువైన నమూనా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని పథకాలు మహిళ ఖాతాలలో వేస్తున్నారని.. మహిళలంతా సోమరపోతులని అన్న చంద్రబాబుకు ఈసారి ఎన్నికల్లో సైకిల్ మడత పెట్టాలని మహిళలను కోరారు. పీడీ కిరణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, వైస్ చైర్మన్‌లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభం



రహదారి పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

వజ్రపుకొత్తూరు: మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. పూండి వద్ద రూ.3.60 కోట్లతో నిర్మిస్తున్న నౌపడ–వెంకటాపురం రహదారికి పనులను మంగళవారం ప్రారంభించారు. బెండిగేటు నుంచి పాతటెక్కలిలోని ఆర్‌అండ్‌బీ పలాస సబ్ డివిజన్ పరిధి వరకు 11 కిలోమీటర్ల మేర ఈ రహదారి నిర్మిస్తామని చెప్పారు. మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు మద్దిల హరి నారాయణ, దున్న బాలరాజు పాల్గొన్నారు.

బంటుకొత్తూరులో పోలీసు పికెట్

పలాస: బంటుకొత్తూరు గ్రామంలో పోలీసు పికెట్‌ను మంళవారం అధికారులు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ సర్పంచ్ పిట్ట షణ్ముఖరావు దంపతులపై టీడీపీకి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త అప్పలనరసమ్మ, అతని భర్త, కుమారుడు సోమవారం దాడిచేసిన విషయం తెలిసిందే. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరగకుండా ఉండేందుకు శాంతి భద్రతల దృష్ట్యా పికెట్‌ను ఏర్పాటు చేశామని కాశీబుగ్గ ఎస్సై పి.పారినాయుడు చెప్పారు.

సీఎం జగన్‌కు మహిళలు అండగా నిలవాలి



చెక్కును అందజేస్తున్న పేరాడ తిలక్

సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ద్వారా నేరుగా లబ్ధి జరిగిందని, లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ జగన్‌కు తోడుగా ఉండాలని కోరారు. మీ కుటుంబానికి మంచి జరిగితే మాకు ఓటేయాలని ఈ సందర్భంగా కోరారు. టీడీపీ హయాంలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు పాలనుకు ప్రస్తుత పాలనకు మహిళలు బేరీజు వేసుకోవాలని కోరారు. ఎంపీగా పది సంవత్సరాలు పనిచేసిన రామ్మోహన్‌నాయుడు కేంద్రం నుంచి ఏటా రూ. 5 కోట్లు చొప్పున్న రూ. 50 కోట్లు నిధులను వచ్చినా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. మండలంలో 6,369 మందికి సభ్యులకు రూ. 11,94,19,000 వైఎస్సార్ చేయూత చెక్కును అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీలు నక్క చింతామణి, పి.తులసమ్మ, నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.రవికుమార్‌రెడ్డి, మార్పు నాగభూషణరావు, ఎంపీడీవో ఉమా సుందరి, ఏపీఎం సూర్యనారాయణ పాల్గొన్నారు.

రూ. 14.90 లక్షల పనులకు శంకుస్థాపన

ఇచ్ఛాపురం: పట్టణంలోని 13, 15, 18 వార్డుల్లో రూ.14.90 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి మంగళవారం శంకుస్థాపన చేశారు. అచ్చంపేట నుంచి మాలరేవుబట్టి వరకు, రత్తకన్న కార్జీవీధిలో కాలువలు, రత్తకన్న సంతోషం వీధిలో కల్వర్ట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో జెడ్పీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ మంగళవారం పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. మండపల్లి పంచాయతీ ఎం.తోటూరులో రూ.47 లక్షలతో ఇంటింటికీ కుళాయి పనులకు, చిదంబరేశ్వరపేటలో రూ. 5 లక్షలతో, భవానీపురం కాలనీలో రూ.4 లక్షలతో కాలువ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. సర్పంచ్ పిట్ట శశిరేఖ, ఎంపీపీ బోర పుష్ప, జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ పాల్గొన్నారు.

సోంపేటలో సామాజిక తనిఖీ

సోంపేట: భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ ప్రజావేదిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పి.సువర్ణ నిర్వహించారు. సంక్షేమ బోర్డ్ ద్వారా 2018–19, 2019–20 సంవత్సరాల ఆర్థిక లావాదేవిలపై కార్యక్రమం జరిగింది. ఎస్‌టీఎం గౌరిశంకర్, ఎస్ఆర్‌పీ దాసు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి స్పందన

టెక్కలి: స్థానిక రోటరీనగర్‌లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మెడికేర్ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో సుమారు 260 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సత్యసేవా సమితి జిల్లా, జోనల్, స్థానిక సభ్యులు వై.లింగరాజు, చంటి, ఎస్.జగదీశ్వరరావు, బి.అన్నపూర్ణమ్మ, వై.అప్పారావు పాల్గొన్నారు.